# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 30-12-2015**

కరవు బారిన పడిన తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం అందించాల్సిన సాయం వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు కోరారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి వెంటనే సాయం అందించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడానికి ఢిల్లీకి వెళ్లాలని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డిని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం ప్రాంతం కరువు బారిన పడిందని, రైతులు ఎంతో నష్టపోయారని ముఖ్యమంత్రి అన్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర నివేదికను కేంద్రానికి పంపిందని, కేంద్ర బృందాలు కూడా రాష్ట్రంలో పర్యటించి పరిస్థితిని స్వయంగా చూశాయన్నారు. వెంటనే సాయం అందించి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంలో కదలిక తెచ్చేందుకు అధికారులతో పాటుగా ఢిల్లీ వెళ్లాలని పోచారానికి చెప్పారు.

**సిపిఆర్ఓ టు సిఎం**